క్లుప్తంగా

రేపు సర్వసభ్య సమావేశం

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెళ్ల సునిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అధ్యక్ష పదవికి మొరిశెట్టి నాగేశ్వర్‌రావు రాజీనామా

నల్లగొండ టూటౌన్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి బండి సంజయ్ రాజీనామా చేసినందుకు మద్దతుగా బీజేపీ నల్లగొండ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బండి సంజయ్ రాజీనామా ఎంతో బాధ కలిగించిందని, అందుకు నిరసనగానే రాజీనామా చేసినట్లు తెలిపారు.

కిషన్‌రెడ్డి నియామకంపై హర్షం

నల్లగొండ టూటౌన్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా జి. కిషన్‌రెడ్డి నియామకం కావడంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి సారథ్యంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో మంగళవారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నకిరేకల్ 33 కేవీ సబ్ స్టేషన్‌కు సరఫరా అయ్యే అయిటిపాముల ఫీడర్ లైన్ తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచింది. అయిటిపాముల నుంచి మెయిన్ ఫీడర్ లైన్ మూడు చోట్ల తెగిపడింది. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

కేజీబీవీ విద్యార్థుల ఆందోళన

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి కేజీబీవీ ఇంటర్ విద్యార్థులు మంగళవారం పాఠశాల భవనం ఎదుట ఆందోళన చేశారు. ఇంటర్ విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన భవనంలో మాడ్గులపల్లి కేజీబీవీ విద్యార్థులకు కేటాయించారు. తమ కోసం నిర్మించిన భవనంలో వేరే పాఠశాల విద్యార్థులను ఉంచడం వల్ల బిల్డింగ్ సరిపోక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకు దిగారు. పాఠశాల సిబ్బంది డీఈఓ దృష్టికి తీసుకెళ్లడంతో సెక్టోరియల్ అధికారిణి సరిత పాఠశాలకు వచ్చారు. వారం రోజుల్లో మాడ్గులపల్లి విద్యార్థులను వేరే బిల్డింగ్‌కు మారుస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

అల్పాహారం పంపిణీ

నల్లగొండ టౌన్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడిశెట్టి యాదయ్య మనువడు గోళ్ల మోక్షిత్ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఉపాధ్యక్షుడు నిమ్మల పిచ్చయ్య పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం అందజేశారు. మేడిశెట్టి యాదయ్య, నిమ్మల పిచ్చయ్య, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, గోళ్ల నాగరాజు, శ్రవంతి, రోహిత్, నర్సయ్య, సక్కుబాయి, జానకమ్మ, సతీష్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

నకిరేకల్ : పట్టణంలోని మూసీ, తాటికల్ రోడ్లు గుంతలు ఏర్పడి వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం తాత్కాలికంగా రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ పరిశీలించారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నల్లగొండ టౌన్ : బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ఎం.శ్రీనివాస్‌ను నియమిస్తూ మంగళవారం హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నమోజు బాలాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

ఈత వనాలతో కులవృత్తుల వారికి ఉపాధి

నల్లగొండ రూరల్ : ఈత వనాలతో కులవృత్తులపై ఆధారపడిన వారికి ఉపాధి లభిస్తుందని జిల్లా ఎక్సైజ్ అధికారి సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లిలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గీత కార్మికులతో కలిసి ఈత మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. చర్లపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు మాద శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు జేరిపోతుల ముత్యాలుగౌడ్, బద్దం హన్మంతు, కృష్ణమూర్తి, నర్సింగ్ వెంకటేశం పాల్గొన్నారు.



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

వరుస చోరీలతో బెంబేలు!

- బ్యాటరీలు, డీజిల్ దొంగిలిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు
- ఆందోళనలో ట్రాక్టర్ల యజమానులు
- దొంగతనాలు అరికట్టాలని వేడుకోలు



కనగల్ : మండల వ్యాప్తంగా ట్రాక్టర్ల బ్యాటరీలను ఎత్తుకెళుతూ వరుస చోరీలకు పాల్పడుతున్నారు దుండగులు. ప్రధాన రహదారితోపాటు ఇళ్ల ఎదుట, బోరుబావుల వద్ద నిలిపి ఉన్న ట్రాక్టర్లను టార్గెట్ చేస్తూ బ్యాటరీలతోపాటు డీజిల్‌ను ఎత్తుకెళుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనగల్ మండల కేంద్రంతోపాటు చుట్టు పక్కల గ్రామాల్లో ఇప్పటివరకు 100 ట్రాక్టర్ల బ్యాటరీల వరకు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు పేర్కొంటున్నారు.

కనగల్‌లో 11 బ్యాటరీలు చోరీ..

గడిచిన వారం రోజుల్లో 11 ట్రాక్టర్ బ్యాటరీలు, డీజిల్‌ను దుండగులు ఎత్తుకెళ్లారు. మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పాలకూరి సైదులుకు చెందిన ట్రాక్టర్ బ్యాటరీతో పాటు 50 లీటర్ల డీజిల్ ఎత్తుకెళ్లారు. సైదులు ఇల్లు పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఉండడం గమనార్హం. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లో బాధిత రైతులు ఫిర్యాదు చేశారు.

కనగల్ మండలంలో 1000 కి పైగా ట్రాక్టర్లు..

కనగల్ మండలం ఆయకట్టు ప్రాంతం కావడంతోపాటు ఇసుక రవాణా అధికంగా ఉండడంతో మండల వ్యాప్తంగా సుమారు 1000కి పైగా ట్రాక్టర్లు ఉన్నాయి. తమ ఇంటి ఆవరణలో స్థలాలు లేకపోవడంతో యజమానులు ఎక్కడపడితే అక్కడ ట్రాక్టర్లను నిలిపి ఉంచుతారు. దీంతో దొంగలు రాత్రివేళ ఇళ్ల వద్ద ఉన్న ట్రాక్టర్లతోపాటు వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాక్టర్ల బ్యాటరీలను ఎత్తుకెళుతూ సొమ్ము చేసుకుంటున్నారు. శాబ్దుల్లాపురం, రేగట్టె, శేరి లింగోటం, పర్వతగిరి, పగిడిమర్రి కనగల్, నల్లగొండ మండలం నర్సింగ్‌బట్ల, చండూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. బ్యాటరీ ధర రూ.5000 నుంచి రూ.6000 వరకు ఉండడంతో 90శాతం వరకు బాధితులు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయడం లేదు. బ్యాటరీలతో పాటు టేప్ రికార్డర్‌లను సైతం ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు వాపోతున్నారు.

సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో..

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దుండగులను గుర్తించడం కష్టతరంగా మారింది. వరుస చోరీలను నివారించాలని పోలీసులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

దొంగలను పట్టుకుంటాం

ట్రాక్టర్ బ్యాటరీలను ఎత్తుకెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. అనుమానం ఉన్న వ్యక్తులను విచారిస్తు దొంగలను పట్టుకునేవిధంగా చర్యలు తీసుకుంటాం. నేను ఇటీవలే బాధ్యలు తీసుకున్నాను. మరమ్మతులకు గురైన సీసీ కెమెరాలను గుర్తించి బాగు చేయిస్తున్నా.

– ఎస్‌ఐ నర్రా అంతిరెడ్డి

బ్యాటరీతోపాటు డీజిల్ తీసుకెళ్లారు



బ్యాటరీతో పాటు 50 లీటర్ల డీజిల్‌ను దొంగలు తీసుకెళ్లారు. నాతోపాటు ఇప్పటికే 10 మంది రైతుల ట్రాక్టర్ల బ్యాటరీలను ఈ మూడు రోజుల్లోనేఎత్తుకెళ్లారు. మండల కేంద్రంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా దొంగలను గుర్తించాలి. బ్యాటరీలు ఎత్తుకెళ్తుండడంతో రైతులకు ఆర్థిక భారం పడుతోంది.

– పాలకూరి సైదులు, ఎంపీటీసీ, కనగల్

8 మంది రైతుల బ్యాటరీలు చోరీ చేశారు



ఇంటి వద్ద జాగా లేకపోవడంతో వ్యవసాయ పొలం వద్దనే ట్రాక్టర్‌ను ఉంచుతా. సంవత్సరం క్రితం బ్యాటరీ, టేప్‌రికార్డర్, డీజిల్ ఎత్తుకెళ్లారు. మా గ్రామంలో ఇప్పటి వరకు 8మంది రైతుల ట్రాక్టర్ బ్యాటరీలను చోరీ చేశారు.

– గుజ్జుల జాన్‌రెడ్డి, పగిడిమర్రి

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి పెద్ద గడియారం సెంటర్ నుంచి పెద్ద బండ వరకు రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ బైపాస్ నుంచి పెద్ద గడియారం వరకు, పెద్దబండ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మధ్యలో జరుగుతున్న పనులను కూడా త్వరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 20 ఏళ్లలో జరుగని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో చేసి చూపించానని పేర్కొన్నారు. నల్లగొండ పట్టణానికి ఐటీ హబ్ తెచ్చానని, 5 వేల మంది విద్యార్థులు చదువుకునేలా ఎస్జీ కాలేజీ భవనం నిర్మిస్తున్నానని, యువతకు ఉద్యోగాల కల్పనకు ఐటీ టవర్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కె.వీ. రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేసిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నగదు అందజేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన చిర్రబోయిన ఉపేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి భార్య కవిత మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, అమ్మనబోలు ఎంపీటీసీ కొంపెల్లి సైదులు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి తమ కుటుంబ సమస్య వివరించింది. స్పందించిన ఎంపీ తక్షణమే రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సత్తమ్మ, ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, కొంపెల్లి రుద్రమదేవి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో విద్యతోపాటు పౌష్టికాహారం



చిన్నారులకు బ్యాగులు, పుస్తకాలు అందజేస్తున్న పాశం రాంరెడ్డి

రామగిరి(నల్లగొండ) : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారం లభిస్తుందని బీఆర్ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. తిప్పర్తి క్లస్టర్ పరిధిలోని 22 అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే 230 మంది చిన్నారులకు తిప్పర్తి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పాశం రాంరెడ్డి సొంత నిధులు రూ. 50 వేలతో బ్యాగులు, పుస్తకాలు ఇతర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేవిధంగా అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేష్, జాకటి మోష, ఉయ్యాల నాగరాజు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునిత, టీచర్లు జానమ్మ, పర్వీన్ సుల్తానా, మమత, నాగమణి, రజిత, శ్రీదేవి, జయమ్మ, భవాని, సావిత్రమ్మ, పద్మ, విమల, భారతి, లక్ష్మి, రజిత, ఉప్పలమ్మ, జాన్సీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడం ఖాయం



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

రామగిరి(నల్లగొండ) : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శ మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కేంద్రంలో బీజేపీ 9 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో బీజేపీ జెండా ఆవిష్కరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండా వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు వంగూరి రవి, బ్రహ్మచారి, నాయకులు మైనం మల్లయ్య, యాదగిరి, మామిడి రాజు, మహేష్, లింగ ప్రసాద్, సింగం రవిదాస్, అంకం వెంకటేశ్వర్లు, శ్రవణ్, శివ, శంకర్, సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని 19వ వార్డులో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంగళవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల కాలంలో నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దేశ సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజలందరూ బీజేపీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కార్యదర్శి పగిడి మహేష్, అబ్రార్, బీఎస్‌వీ. ప్రసాద్, వివేక్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు బాసటగా ఉంటాం



మాట్లాడుతున్న పల్లె రవికుమార్

చండూరు(గట్టుప్పల్) : కల్లు గీత వృత్తిలో భాగంగా ప్రమాదాలకు గురయ్యేవారి కుటుంబాలకు అండగా ఉంటామని కల్లు గీత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాటిచెట్టు పై నుంచి పడి ప్రమాదాలకు గురవుతున్న కల్లుగీత కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు గీతన్న బీమా పథకానికి రూపకల్పన జరుగుతోందన్నారు. గీత కార్మికులకు చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.12కోట్లతో నీరా కేఫ్ నెలకొల్పారని, మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సేఫ్టీ మోకులు అందజేసేవిధంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగాని రాఘవేందర్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి వెంకటేశం, భీమగాని మల్లేశం, కర్నాటి అబ్బయ్య, మాదగాని గోపాల్, మాదగాని వెంకటేశం, సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యం



నోట్ బుక్స్ అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్

నల్లగొండ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు చేయూతనివ్వడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ అన్నారు. మంగళవారం నల్లగొండ మండలంలోని దోమలపల్లి, కొత్తపల్లి, హైస్కూళ్లలో 300 మంది విద్యార్థులకు నోట్ బుక్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదివే పేద విద్యార్థుల కోసం తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అప్పాజీపేట పాఠశాలో యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, ప్యాడ్లు, శానిటరీ ప్యాడ్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు కంభంపాటి శేఖర్, సమ్మిడి నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మన్నెం వెంకట్, నాగరాజు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నార్కట్‌పల్లి : ఎస్‌బీఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో నార్కట్‌పల్లి హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయుడు వైద్యం శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కంబాలపల్లి సింధూజ, 9వ తరగతి చదువుతున్న పీక మాలతి జిల్లాలో ద్వితీయ స్థానం సాధించారని పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థులను పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.

పెన్షనర్ల ర్యాలీ

నకిరేకల్ : పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రిటైర్డు పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నకిరేకల్‌లోని ఎస్టీఓ కార్యాలయం ఎదుట మంగళవారం పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని కోరారు. పెన్షన్ ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నాని అన్నారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టేటి కిష్టయ్య, ప్రతినిధులు యానాల కృష్ణారెడ్డి, బిబినేపల్లి ప్రకాష్‌రావు, నర్సయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధిస్తాం



దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నెల్లికంటి సత్యం



చిట్యాల : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ టౌన్ : భూమి కోసం, భుక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా సీపీఐ కార్యాలయంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కొమురయ్య స్ఫూర్తితో ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్.శ్రవణ్‌కుమార్, బొలుగూరి నర్సింహ, గాదెపాక రమేష్, లెనిన్, యాదయ్య, ముత్యాలు, లక్ష్మణ్, మదార్, యూసుఫ్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహానికి మంగళవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, వంగూరు నారాయణయాదవ్, అయితగోని జనార్దన్‌గౌడ్, మామిడి పద్మ, నాగుల వేణుయాదవ్, దుర్గా ప్రసాద్, బక్కతట్ల వెంకన్నయాదవ్, కల్లూరి సత్యంగౌడ్, నరేష్‌గౌడ్, శంకర్, దుర్గ, రాము పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే నివాళి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా ముందుగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి నివాళులర్పించేందుకు వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే రోడ్డు విస్తరణ పనులు పరిశీలించేందుకు వెళ్లి రాకపోవడంతో కలెక్టర్ తిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, లొడంగి గోవర్ధన్, దుడుకు లక్ష్మీనారాయణ, అభిమన్యు శ్రీనివాస్, మామిడి పద్మ, పున్న గణేష్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, బోయినపల్లి శ్రీనివాస్, సమి, కె. అంజిబాబు, ఉపేందర్, పాలకూరి యాదయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మంగళవారం నకిరేకల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. నామిరెడ్డి కృష్ణారెడ్డి, అబ్దుల్ మజీద్, నర్సింగ్ మహేష్, వంటిపాక సతీష్, నల్గొండ మహేష్, ప్రభు, చెరుపల్లి సైదులు, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లోని మెయిన్ సెంటర్‌లో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు, మర్రూరు ఎంపీటీసీ దాసరి వీరార్జున్‌రెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్, దాసరి సైదులు, సంపత్, సతీష్, చెవుగోని వెంకన్న, అర్జున్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్రాచారి, గుడుగుంట్ల రామకృష్ణ, రఘువరన్, రవి ఉన్నారు.

చిట్యాల : సీపీఎం ఆధ్వర్యంలో చిట్యాలలో మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పార్టీ మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, కత్తుల లింగస్వామి, రుద్రారపు పెద్దులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, మట్టిపల్లి శ్రీను, జాల సైదులు, ముంత నర్సింహ, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని కురుమ యువత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు భీమగాని మల్లేశం, పెదగాని రాఘవేందర్, అబ్బయ్య, యాదయ్య, కురుమ సంఘం నాయకులు కుండె సత్యనారాయణ, శ్రీశైలం, రాజు, వెంకటేష్, మిరియాల నరసింహ, కుండె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో కొమురయ్య చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గుర్జ రామచంద్రం, బొల్గూరి నర్సింహ, తిరిపారి వెంకటేశ్వర్లు, దుబ్బ వెంకన్న, బండారి శంకర్, ఈదులకంటి కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలి



నల్లగొండలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్మికులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జేఏసీ చైర్మన్ సీహెచ్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సమ్మె పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదయ్య, పాలె సత్యనారాయణ, పోతెపాక వినోద్ కుమార్, కొండా వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, రాములు, ఎల్లేష్, నాగరాజు పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : ఈ నెల 6 నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం తిప్పర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గణేశ్, గ్రామ పంచాయతీ కార్మికులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, వల్లమ్మ, వెంకటమ్మ, పద్మ, పి.చంద్రయ్య, అంజమ్మ, శాంతాబాబు, శివ, శేష గిరిరావు, లచ్చయ్య, ఆనందం పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6 నుంచి చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొగుదాల వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ పిలుపు నిచ్చారు. మంగళవారం సమ్మె పోస్టర్లను మండల పరిధిలోని ధోనిపాముల గ్రామంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాంపల్లి శంకర్, వెంకటాచారి, కృష్ణయ్య, భిక్షమయ్య, వెంకులు, వెంకన్న, అండాలు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5300 కోట్ల ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కళాశాలల్లో చదువులు పూర్తయినా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సంపత్‌కుమార్, నాగరాజు, సందీప్, శివ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శాలిగౌరారం : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. మండలంలోని వంగమర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునిల్, ఐలపాక అనిల్, గోళ్ళ సాల్మాన్, పవన్, రవి, వెంకన్న, వినోద్, ప్రసన్నకుమార్, ఇజ్రాయిల్, రమేష్, జగదీష్, నవీన్, వాసు, అఖిల్, పరమేష్, అరుణ్‌కుమార్, ఉదయ్, దానయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో శ్రమదానం

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 18వ వార్డులో మంగళవారం కాంగ్రెస్ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. డ్రెయినేజీలు చెత్త, రాళ్లతో నిండి దుర్వాసన వస్తున్నాయని కాలనీవాసులు దైద రవీందర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దైద రవీందర్ శ్రమదానం చేసి పూడిక తొలగించారు.